Transfer employee if works more than three years at one place

# మూడేళ్లపాటు పనిచేస్తే బదిలీ

బోయినపల్లి(చొప్పదండి): విద్యుత్ శాఖలో ఒకేచోట
మూడేళ్లపాటు పనిచేస్తున్న ఉద్యోగులను వెంటనే బ
దిలీ చేయాలని రాష్ట్ర విద్యుత్ రెగ్యులేటరీ కమిటీ చై
ర్మన్ శ్రీరంగారావు సూచించారు. శుక్రవారం మండ
కేంద్రంలో సెస్ వినియోగదారుల (రైతుల) సమ
స్యల పరిష్కార వేదిక నిర్వహించారు. శ్రీరంగారావు
మాట్లాడుతూ రైతులు, వినియోగదారులకు సెస్,
ఎన్పీడీసీఎల్ అందిస్తున్న సేవలు, వినియోగంపై సె
స్ ఎండీతో హైదరాబాద్‌లో సమీక్ష నిర్వహిస్తామన్నా
రు. విద్యుత్ సమస్యలపై ఫిర్యాదు చేసేందుకు త్వర
లోనే యాప్ అందుబాటులోకి తీసుకొస్తామని తెలి
పారు. శ్రమదానం పేరిట రైతులు, వినియోగదారు
లతో సెస్ సిబ్బంది తమతో పనులు చేయిస్తున్నారని
పలువురు రైతులు ఆరోపించారు. స్పందించిన శ్రీ
రంగారావు.. సెస్ సిబ్బంది శ్రమదానం చేయించడం
సరికాదన్నారు. 1970 నుంచి ఇలా జరుగుతోందని
ఉద్యోగులు తెలిపారు. రైతులతో శ్రమదానం చేయిం
చవద్దని కమిషన్ ఉత్తర్వులు జారీచేసిందని, దానిని
అమలు చేయాలని శ్రీరంగారావు సెస్ ఎండీని ఆదే
శించారు. సెస్‌ను లాభాల బాట పట్టించేందుకు ఉ
ద్యోగులు కృషి చేయాలని కోరారు. చొప్పదండి ఎ
మ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ సెస్



చెక్కు అందిస్తున్న శ్రీరంగారావు, ఎమ్మెల్యే రవిశంకర్

పరిధిలో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలన్నారు. సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తున్నారని, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందు కు ఉద్యోగులు సహకరించాలని ఆయన కోరారు. సమావేశంలో కరీంనగర్ ఎస్ఈ మాధవరావు, ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, వైస్ఎంపీపీ కొనుకటి నాగయ్య, సెస్ ఎండీ రామకృష్ణ, డీఈ రఘుపతి, కిసాన్ సంఘటన కార్యదర్శి సంపత్‌రావు, నాయకులు కత్తెరపాక కొండయ్య, కొనుకటి లచ్చిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**సమస్యల వెల్లువ..**

విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక ద్వారా రైతులు, వినియోగదారులు తమ సమస్యలు ఏకరువు పెట్టారు. కొలనూర్ హెల్పర్ రూ.రెండు వేలు లంచం

- ఎన్పీడీసీఎల్, సెస్ మధ్య వ్యత్యాసాలపై సమీక్ష
- విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ఫిర్యాదుల యాప్
- రాష్ట్ర విద్యుత్ రెగ్యులేటరీ కమిటీ చైర్మన్ శ్రీరంగారావు
- బోయినపల్లిలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

తీసుకున్నాడని బాధితులు ఆరోపించారు. ఘటనపై విచారణ చేపట్టాలని చైర్మన్ ఆదేశించారు. ఫాజుల్‌నగర్ సెస్ ఉద్యోగి పర్శరాములు మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించే విషయంపై పరిశీలిస్తామన్నారు. విద్యుత్ సమస్యలపై టోల్‌ఫ్రీ నంబరు ఏర్పాటు చేయాలని పలువురు రైతులు కోరారు. అధికారుల ఫోన్‌నంబర్లను అందుబాటులోకి తేవాలన్నారు. సెస్, ఎన్పీడీసీఎల్ మధ్య తేడాలు పరిష్కారించాలని కోరారు. ఎన్పీడీసీఎల్ జీఎస్టీ తీసుకోదని, సెస్ జీఎస్టీ చెల్లిస్తుందని తెలిపారు. కాగా ప్రమాదంలో చనిపోయిన ఇద్దరి కుటుంబసభ్యులకు సెస్ తరఫున రూ.5 లక్షల చొప్పున ప్రమాద బీమా చెక్కులను శ్రీరంగారావు, ఎమ్మెల్యే రవిశంకర్‌తో కలిసి అందజేశారు.